RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 | సంచిక : 64 | గుంటూరు | శుక్రవారం, మే 03, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

## 400 ఓ జోకు.. 200 సీట్లే కష్టం



- బీజేపీపై ఎంపీ శశిథరూర్ సెటైర్లు
- కాషాయ పార్టీకి 300 సీట్లు రావడం అసాధ్యం
- కనీసం 200 స్థానాల్లో గెలవడం కూడా సవాలే
- అధికారంలో ఉన్న బీజేపీ.. ఇప్పటికే తన ఓటమిని అంగీకరించింది

## సీబీఐపై మా కంట్రోల్ లేదు..



- సుప్రీం కోర్టుకు తేల్చి చెప్పిన కేంద్రం
- రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు
- ధర్మాసనానికి రాజ్యాంగంలోని 131వ అధికరణం రాజ్యాంగంలోని అత్యంత పవిత్రమైన అధికార పరిధి
- అందులోని నిబంధనలు ఉండవని చెప్పారు.
- కేసులను భారత ప్రభుత్వం దాఖలు చేయలేదు
- సీబీఐ నమోదు చేసింది
- ఈ మధ్య రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తున్న సందేశ్ ఖాలీ వివాదం

# వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయం



- డేట్, టైమ్ ఫిక్స్ చేయ్ జగన్!
- సొంత జిల్లాలో చంద్రబాబు సవాల్!
- తన హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించింది
- జగన్ పాలనలోనూ రాష్ట్రం నెంబర్ 1గా ఉంది
- కానీ అభివృద్ధిలో కాకుండా గంజాయి, డ్రగ్స్, ప్రమాదకరమైన మద్యం విక్రయాల్లో నెంబర్ 1గా ఉంది
- ఈ సైకో ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేక పలు కంపెనీలు పక్క రాష్ట్రాలకు పోయాయి
- అన్నమయ్య జిల్లా రాయచోటిలో ప్రజాగళం సభ
- ఈ నెల 13వ తేదీ మార్పునకు నాంది, గెలుపునకు పునాది అంటూ వ్యాఖ్యలు

**తిరుపతి:**

ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదేళ్లవుతున్నా.. ఒక్క డీఎస్సీ కూడా ఎందుకు వేయలేదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. రాష్ట్రంలో సైకో(జగన్) ఉంటే.. జిల్లాలో పాపాల పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నారని విరుచుకుపడ్డారు. రాయల వారు పరిపాలించిన నేల చంద్రగిరి అని తెలిపారు. ఇదే గడ్డపై విజనరీ లీడర్ అయిన తాను జన్మించానని తెలిపారు. తాను కాకుండా కిరణ్ కుమార్ రెడ్డిని సీఎం చేసింది ఈ జిల్లానే (చిత్తూరు) అని తెలిపారు. "నన్ను జగన్ పదే పదే ముసలోడని అంటున్నారు.. డేట్, టైం ఫిక్స్ చేయ్.. తిరుమల కొండకి నేను, నువ్వు



## జగన్ కోసం సిద్ధం..

- ఇక ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో
- మరో 11 రోజుల్లో ఎన్నికలు...
- ఇప్పటికే సిద్ధం, మేమంతా సిద్ధం కార్యక్రమాలు తీసుకువచ్చిన వైసీపీ
- తాజాగా 'జగన్ కోసం సిద్ధం' అంటూ కొత్త కార్యక్రమానికి శ్రీకారం
- ప్రతి ఇంటికీ వైసీపీ మేనిఫెస్టోను చేరవేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశం
- జనంలోకి చొచ్చుకుపోయేలా.. ప్రతిపక్ష కూటమికి వెన్నులో వణుకు పుట్టించేలా ఉంటున్నాయి సీఎం వైఎస్ జగన్ ప్రచార ప్రసంగాలు

**గుంటూరు**

గడప గడపకు మన ప్రభుత్వం, సిద్ధం, మేమంతా సిద్ధం వంటి కార్యక్రమాలను తీసుకువచ్చిన వైసీపీ... మరో 11 రోజుల్లో ఎన్నికలు రానుండగా కొత్త కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమం పేరు... 'కలలు నిజం చేయడానికి.... జగన్ కోసం సిద్ధం'. ఇప్పటికే దీనికి సంబంధించిన హోర్డింగ్ లు, పోస్టర్లు రాష్ట్రవ్యాప్తంగా




## జనసేనకు ఈసీ ఝలక్

- జనసేన గాజు గ్లాసు గుర్తుపై టీడీపీ అత్యవసర పిటిషన్
- గాజు గ్లాసు గుర్తు ఫ్రీ సింబల్ జనసేన పార్టీకి రిజర్వ్ చేయలేము
- అందుకు సమయం మించిపోయింది ... ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు

**విజయవాడ**

ఏపీలో ఎన్నికల వేళ జనసేనకు హైకోర్టులో చుక్కెదురైంది. ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తును రిజర్వ్ చేయలేమని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని హైకోర్టుకు ఈసీ వెల్లడించింది. కాగా, ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తును తమకు మాత్రమే రిజర్వ్ చేసేలా ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో జనసేన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై నేడు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఏపీవ్యాప్తంగా గాజు గ్లాస్ గుర్తును రిజర్వ్ చేయలేమని ఎన్నికల సంఘం.. హైకోర్టుకు తెలిపింది. అలాగే, ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే మొదలైందని, ఈ సమయంలో వేరే వారికి ఇచ్చిన సింబల్ మార్చలేమని ఈసీ.. కోర్టుకు వెల్లడించింది. ఇదే సమయంలో జనసేన పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ఈసీ పేర్కొంది. ఇలా చేస్తే ఎన్నికలు జరిగే వరకు పిటిషన్లు వస్తూనే ఉంటాయని ఈసీ.. కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఇప్పటికే ఎలక్ట్రానిక్ బ్యాలెట్‌లను ఆర్మ్‌డ్ ఫోర్స్‌కు పంపించినట్టు ఈసీ స్పష్టం చేసింది. అలాగే, జనసేన పార్టీ తెలిపిన అభ్యంతరాలపై బుధవారమే కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్టు కోర్టుకు ఈసీ తెలిపింది. గాజు గ్లాసు గుర్తును తాము పోటీ చేయని

# నాకు నిలబడడం ఒక్కటే తెలుసు



- ఓటమిని అంగీకరించి పారిపోవడం నా వల్ల కాదు...
- అందుకే దశాబ్దకాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్నాను
- సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పాడు... కానీ రద్దు చేయలేదు... ఇంకేం కలలు నిజం చేస్తాడు?
- 'కెమెరా అటు తిప్పండయ్యా' అంటూ సీఎం జగన్ హోర్డింగ్ ను చూపించిన పవన్ కల్యాణ్
- మన్యం జిల్లా పాలకొండ, విశాఖలో వారాహి విజయభేరి సభ
- 'కలలు నిజం చేయడానికి' అంటూ సీఎం జగన్ హోర్డింగ్

**విశాఖ/పాలకొండ**

జనసేనాని పవన్ కల్యాణ్ పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో వారాహి విజయభేరి సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన ఆసక్తికరంగా ప్రసంగించారు. ప్రసంగం మధ్యలో అక్కడే సీఎం జగన్ హోర్డింగ్ ఉండడాన్ని పవన్ కల్యాణ్ గమనించారు. ఆ హోర్డింగ్ పై జగన్ బొమ్మతో పాటు కలలు నిజం చేయడానికి... జగన్ కోసం సిద్ధం అని రాసి ఉంది. కెమెరా అటు తిప్పండయ్యా... అంటూ పవన్ ఆ హోర్డింగ్ ను చూపించారు. కలలు నిజం చేయడానికి అంట... మెగా డీఎస్సీ ఇచ్చి మీ కలలు నిజం చేశాడా? ఉపాధి అవకాశాలు కల్పించాడా? ఎస్టీ సబ్ ప్లాన్ ఇచ్చాడా? అంటూ ప్రశ్నించారు. మహా మల్లయోధుడు కోడి రామ్మూర్తి ఇక్కడి వీరఘట్టం నుంచే వచ్చారని, ఒంటి చేత్తో గొలుసులను తెంపేవారని పవన్ కీర్తించారు. ఇక్కడ కోడి రామ్మూర్తి స్ఫూర్తి ఉన్న యువత ఉన్నారు...

## ఏపీ రిజిస్ట్రేషన్ శాఖ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రచారం



- ఎన్నికల కోడ్ లేకపోతే కేసులు పెట్టేవాళ్లం : మంత్రి బొత్స సత్యనారాయణ
- వివాదాస్పదమైన ల్యాండ్ టైటిల్ యాక్ట్.. యాక్ట్ ను వ్యతిరేకిస్తున్న విపక్షాలు
- యాక్ట్ ను తెచ్చింది కేంద్ర ప్రభుత్వం అంటున్న వైసీపీ నేతలు
- రిజిస్ట్రేషన్ శాఖ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రచారం చేస్తున్నారు
- ఈసైన్ ద్వారా, ఆధార్ అతంటికేషన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తున్నాం
- మెమోలో ఉన్నది ఒక్కటైతే.. విపక్షాలు మరొకటి ప్రచారం చేస్తున్నారు
- భూమి పేపర్లకు జిరాక్స్ పేపర్లు ఇస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు

